## నాగోల్‌లో జోరుగా ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత

మన్సూరాబాద్, అక్టోబర్ 31: సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి పునాదులు వేస్తున్నాయని నాగోల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆమె ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఉమాదేవి, అంజమ్మ, రేణుక, కవిత తదితరులు

## పార్కు స్థలాన్ని కాపాడండి

వనస్థలిపురం, అక్టోబర్ 31 : తమ కాలనీలో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని పరిరక్షించాలని హస్తినాపురం డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ వాసులు కోరారు. మంగళవారం ఆ పార్కు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ తమ కాలనీ హుడా లేఅవుట్ ప్రకారం ఉందని, జడ్పీ రోడ్డు సమీపంలో కొంత స్థలాన్ని పార్కు కోసం కేటాయించడం జరిగిందన్నారు. అప్పటి అవసరాల కోసం ఆ స్థలంలో నీటి ట్యాంకును నిర్మించినట్లు తెలిపారు. కాలనీ అధ్యక్షుడు నాగార్జున, ప్రధాన కార్యదర్శి మోహన్‌గౌడ్, కోశాధికారి అంజన్‌రెడ్డి, కాలనీ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డిపై విమర్శలు హాస్యాస్పదం

వనస్థలిపురం, అక్టోబర్ 31 : నిరంతర ప్రజా సేవకుడు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై మధుయాష్కిగౌడ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బీఆర్ఎస్ యూత్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం నరసింహారావు అన్నారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతికి నిలువెత్తు నిదర్శనం కాంగ్రెస్ పార్టీ అని దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎట్టెం వెంకట్‌రెడ్డి, బొల్లపంల్లి వెంకటేశ్, శ్రీకాంత్, నవీన్, శశిపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ జిల్లా ఇన్‌చార్జి నరసింహారావు

# బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలు అభివృద్ధి

- కురుమ కులస్తుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశంకురుమ, బొగ్గారపు దయానంద్‌గుప్తా

మన్సూరాబాద్, అక్టోబర్ 31: కురుమ కులస్తుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించిన కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి కురుమ కులస్తులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కోకాపేటలో కురుమ సంఘం భవనం కోసం ఎంతో విలువైన ప్రభుత్వ స్థలాన్ని సీఎం కేసీఆర్ కేటాయించారని తెలిపారు. గొర్రెల పంపిణీ పథకంతో కురుమ కులస్తులు ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం కురుమ, బొగ్గారపు దయానంద్‌గుప్త నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ గెలుపు తథ్యం...**

చంపాపేట, అక్టోబర్31: బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తెలంగాణ బీసి సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేశం గౌడ్ అన్నారు. మంగళవారం చంపాపేట నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వెంకటేశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సామాజికంగా ఆర్థికంగా వెనుబడి వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఎదుగుదలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈనెల 31న జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే తథ్యమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు రాములు, శ్రీనివాస్, నరసింహ,తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన సంఘం ప్రతినిధులు

## కోట్లాది రూపాయలతో పెద్దచెరువు అభివృద్ధి

మన్సూరాబాద్, అక్టోబర్ 31: మన్సూరాబాద్ పెద్ద చెరువును కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరిగిందని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంతంలో పర్యటించిన ఆయన వాకర్స్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలతో సమావేశమై కారు గుర్తుకు ఓటు వేసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. కోట్ల రూపాయలతో ఎల్బీనగర్ నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు కొసనం ధనలక్ష్మి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీశ్‌యాదవ్, వాకర్స్ సభ్యు లు, తదితరులు పాల్గొన్నారు.



వాకర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఓరుగంటి వెంకటేశం గౌడ్

# దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకుందాం

ఎల్బీనగర్, అక్టోబర్ 31 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం డివిజన్ల వారీగా ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. స్థానిక పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు కాలనీల వారీగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.

**చైతన్యపురి డివిజన్‌లో..** చైతన్యపురి డివిజన్‌లోని వికాస్‌నగర్, ఇంద్రానగర్, హనుమాన్‌నగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**ద్వారకాపురం, మారుతీనగర్ కాలనీలో...** చైతన్యపురి, ద్వారాకాపురం, మారుతీనగర్ కాలనీల్లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సోంటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. నాయకులు కృష్ణ, జలందర్, తులసీ కృష్ణ, శ్రీనివాస్, పులి కిరన్, వికాస్, మహిళా నేతలు అర్చన, కవిత, అనురాధ, జ్యోతి, తస్లీమ్, మంగీ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపేటలో..** కొత్తపేట డివిజన్ కొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

**లింగోజిగూడ డివిజన్‌లో..** ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ లింగోజిగూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్



హనుమాన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి



లింగోజిగూడలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు